www.ninadam.co.in

నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 23 ఫిబ్రవరి 2024

తెలంగాణ ప్రాంతీయం

పేజీలు : 08

### పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు

# పకడ్బందీగా నిర్వహించాలి

**మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు పది పరీక్షలు**

**ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 19 వరకు ఇంటర్ పరీక్షలు**

**మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వొద్దు**

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి22 (నినాదం న్యూస్ ):
10వ తరగతి , ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. గురువారం పదవ తరగతి, ఇంట ర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని ఆమె సూచించారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఉదయం 9-30 నుండి నిర్వహిం చనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

02

# భూ సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సమాచారంతో సిద్ధంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



05

పెద్దపల్లి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)
జిల్లాలో ఉన్న భూ సమస్యల సంపూర్ణ సమాచారంతో పాటు, భూ సమస్యల పరిష్కారానికి ధరణిలో చేయాల్సిన చేర్పులు, మార్పులు, చట్టాల సవరణ, మొదలగు వాటిపై ఇవ్వాల్సిన నివేదికలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంభందిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తన క్యాంపు కార్యాలయంలో భూసమస్యల పరిష్కారానికి ధరణి కమిటీ సమావేశానికి అందించాల్సిన నివేదిక రూపకల్పనపై అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.

### తొలి విద్యాశాఖా మంత్రి

# మౌలానా అబుల్ కలాం ఆజాద్

**రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

కరీంనగర్, ఫిబ్రవరి 22(నినాదం న్యూస్ ):
స్వాతంత్ర సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి, మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ అసెంబ్లీ ఇంఛార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపెల్లి సత్యనారాయణ బొమ్మకల్ గ్రామంలోని ఫ్లై ఓవర్ వద్ద మౌలానా అబుల్ కలాం విగ్రహాన్ని ప్రతిష్టించి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసీసీ సెక్రటరీ వైద్యుల అంజన్ కుమార్ , మాజీ ఉపసర్పంచ్ , యంపిటీసి బదురునిసా మహమ్మద్ పాషా , అయేష వాజీద్ అలీ ఖాన్,మాజీ వార్డు సభ్యులు, వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అప్జల్ షరీఫ్ , సర్వర ఖాన్, కాంగ్రెస్ నాయకులు, ఇమ్రాన్ మాజీ కరీంనగర్ అసెంబ్లీ యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కరీంనగర్ రూరల్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమ్మద్ షహానవాజ్ పాల్గొనడం జరిగింది.



# నిలువెత్తు 'విశ్వాసం'

**పెంపుడు కుక్కకు ఎత్తు బంగారం మొక్కు తీర్చుకున్న దంపతులు**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** చిట్యాల మండల కేంద్రానికి చెందిన నేపాలి శోభ వేణు సింగ్ దంపతులు తమ పెంపుడు కుక్క బన్నీకి సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా నిలువెత్తు బంగారాన్ని ఇచ్చి తమ విశ్వాసాన్ని చాటుకున్నారు. గతంలో పెంపుడు కుక్క బన్నీ అనారోగ్యం బారిన పడిందని, కోలు కుంటే నిలువెత్తు బంగారం సమర్పిస్తామని మొక్కుకున్నట్లు చెప్పారు. ఈమేరకు గురువారం స్థానిక గణేష్ కిరాణం వద్ద ఒప్పుకున్న ప్రకారం బన్నీకి నిలువెత్తు బంగారాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. అయితే బన్నీ 30 కిలోలు ఉన్నట్లు దంపతులు పేర్కొన్నారు. శోభ వేణు సింగ్ దంపతులు తమ పెంపుడు కుక్క బన్నీకి నిలువెత్తు బంగారం సమర్పించి, తమ విశ్వాసాన్ని చాటుకున్నారు. విశ్వాసం లేని మనిషికి ఉన్న విలువ అన్నా పెంపుడు కుక్క మేలని చాటారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఉమాదేవి, అనూష పిల్లలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం



**మహేశ్వరం, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమ ఫలాలు సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం అచ్చంపేట పట్టణం పరిధిలోని చంద్రరెడ్డిగార్డెన్‌లో యాదవుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలో ఎన్నికలు ఏమైనా విజయం కాంగ్రెస్ పార్టీదే.రాష్ట్రంలో అన్ని సర్వేలు కాంగ్రెస్ పార్టీకే అధికారాన్ని చూపిస్తున్నాయి.

3లో

## నేడు డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తంలు యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు రాక

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 22:(నినాదం న్యూస్)** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు భవనాలశాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు ఈ నెల 23న దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామ పరిధి లోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను సందర్శించనున్నారని అధి కార ప్రకటనలో పేర్కొన్నారు. 23ఉదయం 8గంటలకు క్యాంపు ఆఫీస్ల నుండి బయలు దేరి 10:30 దామరచర్లలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి,10:45 నుండి ఒంటి గంట వరకు పవర్ ప్లాంట్ సందర్శించి టీఎస్ జెన్కో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, విశ్రాంతి అనంతరం మధ్యాహ్నం దామరచర్ల నుండి హైదరాబాద్ కు బయలు దేరుతారని పర్యటన షెడ్యూల్ లో పేర్కొన్నారు.

## నేడే పెద్దపల్లిలో మెజీషియన్స్ డే వేడుకలు





**గోదావరిఖని ఫిబ్రవరి 22 ( నినాదం న్యూస్ )** ప్రపంచ ప్రఖ్యాత భారతీయ ఇంద్రజాలికులు, పద్మశ్రీ పిసి సర్కార్(సీనియర్) జయంతిని పురస్కరించుకుని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రతియేటా ఒకచోట ఫిబ్రవరి 23న ఇంద్రజాలికుల దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మేజిక్ రాజా, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యస్.మల్లేశం, యతిరాజ్ కాస ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా ఈ సంవత్సరం పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ సౌజన్యంతో జిల్లా కేంద్రంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో వేడుకలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. పలువురి ఇంద్రజాల ప్రదర్శనలతోపాటు సీనియర్ మెజీషియన్లకు సత్కారం చేయనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలలో వరంగల్ జిల్లాకు చెందిన మెజీషియన్లు కూడా పలువురు హాజరుకానున్నారని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఇంద్రజాలికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## వక్ఫ్‌బోర్డు చైర్మన్‌కు ఎమ్మెల్యే వివేక్ శుభాకాంక్షలు



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వక్ఫ బోర్డ్ చైర్మన్ గా సయ్యిద్ అజ్మతుల్లా హుస్సేన్ నియామకం అయ్యారు. ఈమేరకు బుధవారం ప్రభుత్వం నియామకం ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా ఆయనను చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ స్వయంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో ఉన్న వక్ఫ బోర్డు భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని ఆయనను కోరారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థిని మృతి

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22( నినాదం న్యూస్):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్లో గురువారం జ్వరంతో బాధపడుతూ 9వ తరగతి విద్యార్థిని అంజుమ్ మృతి చెందింది. తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ సిబ్బంది కారణమంటూ, పాఠశాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు. జిల్లాలో తరచుగా రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యార్థులు మరణాలు సంభవిస్తున్న ఉన్నతాధికారులు ఎటువంటి పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టరాజ్యంగా కొనసాగుతున్నాయని వారు వాపోయారు. జిల్లా పాలన యంత్రాంగం, పాఠశాల సిబ్బంది విద్యార్థి కారణమని తెలిపారు. గత కొన్నిరోజులుగా విద్యార్థిని అంజుమ్ జ్వరంతో బాధపడుతున్న ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో విద్యార్థి మృతి చెందిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- **మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు పది పరీక్షలు**
- **ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 19 వరకు ఇంటర్ పరీక్షలు**
- **మాస్ కాపీయింగ్‌కు అవకాశం ఇవ్వోద్దు**
- **జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి22 (నినాదం న్యూస్ ):** 10వ తరగతి , ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. గురువారం పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని ఆమె సూచించారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఉదయం 9-30 నుండి నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 121 పరీక్ష కేంద్రాల్లో 22045 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఇందులో 11134 బాలురు కాగా 10911 మంది బాలికలు ఉన్నట్లు తెలిపారు.

**ఫిబ్రవరి 28 నుండి**

**మార్చ్ 19 వరకు ఇంటర్ పరీక్షలు..**

ఒక నిమిషం ఆలస్యం అయినా పరీక్ష కేంద్రం లోకి అనుమతి లేదు. ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 19వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు 52 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు , ఇంటర్ పరీక్షలో 36153 మంది పరీక్షలకు హాజరు హాజరుకానున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 17665 విద్యార్థులు ఉండగా ఇందులో జనరల్ 15984 వృత్తి విద్యలో 1681 మంది పరీక్షలు రాయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరంలో 18488 మంది విద్యార్థులుండగా17057 మంది జనరల్ కాగా 1431 మంది వృత్తి విద్య కోర్సు కు సంబంధించిన విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆమె వివరించారు. ప్రశ్నాపత్రాలను భద్రపరిచేందుకు 17 పోలీస్ స్టేషన్ల గుర్తించడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆమె తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని ఆమె తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్ , తాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని ఆర్ టి సి బస్సులను నడిపించాలని తెలిపారు. ఒక నిమిషం ఆలస్యం అయినా పరీక్ష కేంద్రం లోకి అనుమతి లేదన్నారు. ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసేందుకు వీలుగా ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్లను నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు. పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**మాస్ కాపీయింగ్‌కు అవకాశం ఇవ్వోద్దు**

జిల్లాలో మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వకూడదని కలెక్టర్ తెలిపారు. కాపీయింగ్ జరిగినట్లు సమాచారం అందితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు తప్పులు చేసి ఇబ్బందులు పడకుండా పరీక్షలు పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం కంటే నాణ్యమైన ఫలితాలే అవసరమని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. సమన్వయ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, అదనపు ఎస్పీ సంజీవరావు, డిఈఓ వెంకటేశ్వర్లు, డిఎంహెచ్వో గాయత్రి ,ఆర్డీవోలు రవీందర్ రెడ్డి ,రాజు ,పాండు, విద్యుత్ శాఖ టెక్నికల్ ఇంజనీర్ శ్రీనివాస్ ,ఎం వి ఇన్స్పెక్టర్ లావణ్య,ఆర్టీసీ అధికారులు, పోస్టల్ సిబ్బంది , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## నూతన కమిటీకి ఘన సన్మానం

**చౌటుప్పల్ ఫిబ్రవరి 22( నినాదం న్యూస్ )**చౌటుప్పల్ పురపాల కేంద్రంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయము చౌటుప్పల్ నూతనంగా ఏర్పడిన కమిటీని సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలు కాంశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం పోలోజు శ్రీలత, శ్రీనివాస్ లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో త్రినిటి విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు వెన్ రెడ్డి సంధ్య,ఊజ్జిని మంజుల పాల్గొన్నారు. యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, పరీక్షార్థం ఈ పదవులను ఉపయోగించుకొని హిందూ ధర్మం సంస్కృతి సంప్రదాయాలను విస్తరింపచేయడంలో ముందుండి దేవాలయ అభివృద్ధికి దోహదపడాలని కోరారు.

# విప్ లక్ష్మణ్ కుమార్ తొందరగా కోలుకోవాలి..

### ఉజ్జయిని మహంకాళిని వేడుకున్న జంగ మహేందర్ యాదవ్.



**ధర్మారం ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** ఇటీవల జగిత్యాల జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ యశోద హాస్పిటల్ చికిత్స పొందుతున్నా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు జంగ మహేందర్ యాదవ్, ఐదు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన అడ్లురి లక్ష్మణ్ కుమార్ ఆరోగ్య పరిస్థితి తొందరగా కోలుకొని తిరిగి ప్రజ సేవలోకి తొందరగా రావాలని కోరుకుంటూ దేశంలోనీ ప్రసిద్ధ పుణ్య క్షేత్రం శక్తి పీఠం జ్యోతిర్లింగం మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయిని మహంకాళేశ్వర్ ఆలయంలో అడ్లురి పేరుమీద ప్రత్యేక పూజలు అర్చనలు చేయించి ఆక్కడి అర్చకులు ఇచ్చిన బొట్టు కంకణం ప్రసాదం తీసుకొని నేటి రోజున హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో ఉన్నటువంటి గౌరవ శాసనసభ్యులు అడ్లురి లక్ష్మణ్ కుమార్ గారికీ మహంకాళేశ్వరుని బొట్టుపెట్టి ప్రసాదం అందజేయడం జరిగింది ఆ భగవంతుని కృపతో త్వరగా కోలుకుని ఎప్పటి లాగే ప్రజా సేవలో నిమగ్నం కావాలని నిండు నూరేళ్ళు అయురారోగ్యలతో ఉండాలని ధర్మపురి నియోజకవర్గ ప్రజల పక్షన ఆ ఉజ్జయిని అమ్మవారిని ఓంకారేశ్వరున్ని వేడుకున్నానని జంగ మహేందర్ తెలిపారు .అలాగే కొలుముల దామోదర్ యాదవ్ ఎన్నారై కెనడా ,ఫోన్ ద్వారా అడ్లురి లక్ష్మణ్ కుమార్ తో ఆరోగ్య బాగోగులు తెలుసుకున్నారని, ఆయన తెలిపారు

## సమ్మక్కని దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**ధర్మారం ఫిబ్రవరి 22 ( నినాదం న్యూస్)** మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతరకు మాజీ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,గురువారం హాజరయ్యారు. అనంతరం అమ్మవాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తమోహన్ ఆధ్వర్యంలో ఆయనకు శాలువాలు తో సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుచ్చిరెడ్డి పెద్దపెల్లి జిల్లా ఫ్యాక్స్ ఫోరం అధ్యక్షులు ముత్యాల బల రామిరెడ్డి శాతరాజుల సుమన్ కొత్తమోహన్, మండల యాదవ సంఘం ఉపాధ్యక్షులు కనకయ్య కోల తిరుపతి, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం



**మహేశ్వరం, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమ ఫలాలు సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం అచ్చంపేట పట్టణం పరిధిలోని చంద్ర రెడ్డి గార్డెన్ లో యాదవుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణలో ఎన్నికలు ఏమైనా విజయం కాంగ్రెస్ పార్టీదే.రాష్ట్రంలో అన్ని సర్వేలు కాంగ్రెస్ పార్టీకే అధికారాన్ని చూపిస్తున్నాయి. రాష్ట్రంలో ఎంపీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యం అని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఉద్యమ నాయకుడిని పట్టం కట్టారని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం.దేశం మొత్తంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు.పేదింటి ఆడబిడ్డలకు బస్సు ఫ్రీ, ఆరు గ్యారెంటీ పథకం ప్రవేశపెట్టిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దే అని తెలిపారు. యాదవుల అన్ని వేళలో అండగా ఉండి భవనానికి కోటి రూపాయల కేటాయించడం జరిగిందన్నారు. మొదటి విడతలు 25 లక్షలు వెంటనే మంజూరు చేస్తామన్నారు. డీడీలు కట్టి మోసపోయిన యాదవులకు తిరిగి డిడి డబ్బులు వచ్చేటట్లు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యాదవులు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ శాలువతో ఘనంగా సత్కరించారు. యాదవ భవనం స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ముత్యాలరావు కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులుగా లక్ష్మీనారాయణ రెడ్డి

### జె జె నగర్ ప్రజల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తా అధ్యక్షులు డి లక్ష్మీనారాయణ రెడ్డి



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 22(నినాదం న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని నేరేడ్ మెట్ డివిజన్ లోని జె జె నగర్, ముత్యాలరావు కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికలు ఇటీవల 20వ తేదీన డిస్ట్రిక్ట్ హౌసింగ్ సొసైటీ సబ్ రిజిస్టర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కోలాహలంగా జరిగిన ఎన్నికల్లో ప్రముఖ వ్యాపారవేత్త, సీనియర్ జర్నలిస్ట్ డి లక్ష్మీనారాయణ రెడ్డి విజయాన్ని అందుకున్నారు. నిర్వహించిన ఎన్నికల్లో 15 మంది పోటీ చేయగా గెలుపొందిన వారితో సొసైటీ కమిటీ వేయడం జరిగింది. గురు వారం సొసైటీ అధ్యక్షులుగా డి లక్ష్మీనారాయణ రెడ్డిని ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా పి.వేలును ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కే ఉమేష్, కోశాధికారిగా డి కృష్ణ దేవి, డైరెక్టర్ లుగా కే వెంకటేష్, వై కొండలరావు, జె కె జయశ్రీ, డి పి రామ్, ఆలా పూల, ఏ రాధ, డి బాలకృష్ణ నియమితుల య్యారు. అధ్యక్షులు డి లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ ముత్యాలరావు కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కమిటీ సలహాల మేరకు జె జె నగర్ అభివృద్ధికి తనదైన శైలిలో కృషి చేస్తానన్నారు. జె జె నగర్ లో ఉన్న ఖాళీ స్థలాలు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడుతానని, జె జె నగర్ వాసులు తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, నిష్పక్షపాతంగా ప్రజా సంక్షేమం కోసం పాటుపడతానని తెలిపారు.


## దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### శిఖర ప్రతిష్టాపనలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ టిపిఆర్



**పటాన్ చెరు ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** మున్సిపల్ పరిధిలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని లింగమయ్య కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామస్వామి,ఆంజనేయ స్వామి దేవాలయాల్లో గురువారం నిర్వహించిన ధ్వజస్తంభ శిఖర ప్రతిష్టాపన మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్ కృష్ణ,కల్పన ఉపేందర్ రెడ్డి,కొల్లూరు చంద్రకళ గోపాల్, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు,సీనియర్ నాయకులు రమేష్ గౌడ్ , కొల్లూరు యాదగిరి,దాస్ యాదవ్,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సొంత గూటికి చేరిన జుర్కి



**మహేశ్వరం, ఫిబ్రవరి 22 ( నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సొంత గూటికి చేరిన జుర్కి రాజేందర్ కుమార్ హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కు నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. మాజీ మేయర్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ప్రత్యేక స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్నివర్గాల అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. చంద్రా యన్ గుట్ట అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తను వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కల్వకుర్తి పట్టణానికి ఎమ్మెల్యే, మంత్రి రాక



**మహేశ్వరం, ఫిబ్రవరి 22 ( నినాదం న్యూస్):** నేడు కల్వకుర్తి నియోజకవర్గం కేంద్రంలో కేసిఆర్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం 10 గంటలకు నాగర్ కర్నూల్ పార్లమెంటరీ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడబ్ల్యూసి చల్లా వంశీచంద్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఢిల్లీ అధికార ప్రతినిది డా మల్లు రవి, ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ చల్లా నరసింహ రెడ్డి, డాక్టర్ చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎమ్మెల్యేలు కూచుకుల్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్యే నాగర్ కర్నూల్, మెఘా రెడ్డి, ఎమ్మెల్యే వనపర్తి, శివసేన రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, సరితా,తిరుపతయ్య, జడ్పీ చైర్ పర్సన్, గద్వాల్ నియోజక వర్గ ఇన్చార్జ్, నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజిసింగ్ జిల్లా నాయకులు విచ్చేస్తున్నారు. తలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుండి బూత్ కమిటీలు బి.ఎల్.ఎ మరియు మండల స్థాయి నాయకులు ప్రజాప్రతినిధులు, ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతికి యోగ్యం ఎప్పుడో?

- **నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాధికారులు**
- **త్వరితగతిన సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతిని ప్రభుత్వం తరపున జరిపించాలి.**
- **లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్**

**డోర్నకల్ 22(నినాదం న్యూస్ ):** డోర్నకల్ నియోజకవర్గ స్థాయి లో ప్రభుత్వం తరుపున ఇంకా ప్రపంచ బంజారాల ఐదవ సద్గురువు సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాలను ఎప్పుడు జరిపిస్తారని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్ డోర్నకల్ ఎమ్మెల్యే ను గుర్తు చేశారు.ఆదివాసీ గిరిజన లంబాడీల గురువు సద్గురువు సేవాలాల్ మహారాజ్ జయంతి ని అన్ని నియోజక వర్గాలలో సాటి గిరిజన శాసన సభ్యులు భోగ్ భండార్ కార్యక్రమం జరిపించి సాంస్కృతికంగా ఐక్యత ను చాటుతూ ఉంటే మీరు ఇంకా ఎప్పుడు చేస్తారు అని గుర్తు చేశారు.అసెంబ్లీ సమావేశాల ముందు మాయం అయిన ఎమ్మెల్యే ఇంకా ఎప్పుడు నియోజకవర్గానికి వస్తారని ప్రజలు వెయ్యి కండ్లతో వేచి చూస్తున్నారు అని బోగట్టా.తుంటను పడేసి మొద్దు ను ఎత్తుకున్న గిరిజన లంబాడీ బంజారాల సహోదరులారా మన సంస్కృతి కి ఆది లోనే తుంగ లో తొక్కి ఎలాంటి ఉత్సవ కమిటీ నీ ప్రకటించకుండా,తొలి దశ చర్చలు జాతి మేధావులతో,జాతి పెద్దలతో, సాధు శాంతులతో,సద్గురువు సేవాలాల్ మహారాజ్ ఆలయ క్షేత్ర పాలకులతో ఎలాంటి చర్చలు చేయకుండా ఇంకా ఎప్పుడు సేవాలాల్ మహారాజ్ జయంతి నీ జరుపుతారు అని జాతి పెద్దలకు గుర్తు చేస్తున్నానన్నారు.సదరు ఉత్సవ కమిటీ బాధ్యులు,ప్రజా ప్రతినిధులు అలాగే ప్రభుత్వ అధికారులు ఎందుకు నిమ్మకు నీరు ఎత్తనట్లు, నిర్లక్ష్యము గా,సాటి గిరిజన లంబాడీ సోదరుల జాతి గురువు సద్గురువు సేవాలాల్ మహారాజ్ జయంతిని త్వరిత గతిన జరిపించాలి అని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర మనవి చేస్తున్నామన్నారు



## వైభవంగా సీతారామచంద్ర స్వామి ఆలయం ప్రతిష్ట మహోత్సవం





**పటాన్ చెరు ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో వైభవంగా శ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి ఆలయం ప్రతిష్ట మహోత్సవం ఎంతో వైభవంగా సాగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి తీర్ధ ప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు.

## పారిశుద్ధ్య కార్మికురాలిని (ఎస్ఎఫ్ఎ) సన్మానించిన ఎమ్మేల్యే బండారి లక్ష్మా రెడ్డి



**కాప్రా, ఫిబ్రవరి 22(నినాదం న్యూస్):** ఎ ఎస్ రావు నగర్ డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ కి చేందిన మంజుల(ఎస్ఎఫ్ఎ )జిహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికురాలు, స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో భాగంగ ఆమెకు అవార్డు వచ్చింది. అవార్డు వచ్చిన సందర్భముగా గురువారం ఎమ్మేల్యే బండారి లక్ష్మారెడ్డి ఆమెను సన్మానిచారు. అలాగే శ్రీనివాస నగర్ కాలనీ వారు అందరూ కలిసి ఆమెకు రూ.5 వేలను బహుమానంగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, జలమండలి అధికారులు, కాలనీ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి, సెక్రటరి నాగు, రాంచందర్ గౌడ్, రహీమ్, షేర్ మణెమ్మ, బాలరాజు, శ్రీను, తదితరులు పాల్గోన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



**చింతపల్లి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)** మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన చిక్కొండ శివాని ,సాయిరాం దంపతుల కుమారుడు శ్రీహాన్ ప్రథమ జన్మదిన వేడుకలను గ్రామంలోని ముత్యాలమ్మ గుడి వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కొండూరు పవన్ కుమార్, మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ యాచారం యాదయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, మాజీ సర్పంచ్ నాగిని రమేష్, రాటకొండ నరేంద్ర ప్రసాద్, బాణాల రంగా చారి, తదితరులు పాల్గొని చిరంజీవి శ్రీహాన్ ను ఆశీర్వదించారు.

# దర్గాను సందర్శించిన పోలీసు అధికారులు

**చింతపల్లి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)** మండలంలోని పీకే మల్లేపల్లి లో ఉన్న శ్రీ హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాల సందర్భంగా గురువారం మండల పోలీస్ అధికారులు, సర్కిల్ పోలీసు అధికారులు సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా ముత్తావలి మహమ్మద్ చాంద్ పాషా వారిని ఆశీర్వదించారు. అనంతరం శాలువాలతో సత్కరించారు. దర్గాను సందర్శించిన వారిలో నాంపల్లి, సీఐ జలంధర్ రెడ్డి, మర్రిగూడ ఎస్ఐ రంగారెడ్డి, చింతపల్లి ఎస్సై భీమనమోని యాదయ్య లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా చైర్మన్ రమేష్ రాజా కమిటీ సభ్యులు మహ్మద్ సయ్యద్ పాషా, మహ్మద్ యూసుఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ మక్కా మహేశ్వర స్వామి వారి కళ్యాణం



**చింతపల్లి ,ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)** మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన శ్రీ హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాల సందర్భంగా పక్కనే గుట్టపై ఉన్న శ్రీ మక్కా మహేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని వేద పండితులు భక్తజన సందోహం మధ్య, మేళతాళాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు దంపతులు రమేష్ రెడ్డి దంపతులు స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడలో యూరియాను అధిక ధరలకు అమ్ముతున్నా

## ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం, ప్రయివేట్ పెర్తిలైజర్స్ షాప్స్

**బోథ్,ఫిబ్రవరి (నినాదం న్యూస్ )** రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని ఒక బ్యాగ్ ధర 266 రూపాయలు ఉంటే పి ఏ సి ఎస్ సొసైటీ వారు రూపాయలు 270, అమ్ముతున్నట్లు ప్రయివేటు డీలర్స్ మరియు ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంవారు ఒక బ్యాగ్ కి 320 రూపాయలకు అమ్ముతున్నారని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న అన్నారు. గురువారం ఇచ్చోడ మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. ఒక బ్యాగ్ ధర 266 రూపాయలు



ఉంటే దీని వెనకాల 7 కమిషన్ వస్తుంది. కానీ ఒక్కొక్క బ్యాగ్ వెనకాల 50-60 రూపాయలు కమిషన్ రూపేణా ఆదిక ధరలకు అమ్మి రైతులకు నష్ట పరిచే విధంగా ప్రయత్నం చేస్తున్న సందర్భము కనిపిస్తుంది. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం నిండుగా కనిపిస్తుంది. ప్రయివేట్ ఫర్టిలైజర్స్ షాప్ ఓనర్స్, ట్రాన్స్పొరటేషన్ చార్జెస్ కింద అదనంగా వసూలు చేస్తున్నట్లు రూడి అవుతుంది. కాబట్టి సంబంధిత ఉన్నత శాఖ మార్క్ఫెడ్ అధికారులు పర్యవేక్షణ చేసి రైతులకు న్యాయ బద్ధంగా రైతులకు యూరియా అందించాలని డిమాండ్ చేసారు.

## సావిత్రిబాయి,జ్యోతి రావు పూలే విగ్రహాలు ధ్వంసం అమానుషం

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం కోటపెల్లి మండలంలోని బోరంపెల్లి గ్రామంలో మహాత్మా జ్యోతీ రావు పూలే,తల్లి సావిత్రి బాయి పూలే మహనీ యుల విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగున్ని కఠినంగా శిక్షించాలని బి ఎస్ పి నియోజకవర్గ ఇంచార్జి రేగుంట రాకేష్ డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా వారిరువురి నూతన విగ్రహాలను ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

**తాగిన మైకంలోనే విగ్రహాలు ధ్వంసం....**
మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం బోరంపల్లిలో సావిత్రి బాయి,జ్యోతి రావు పూలే విగ్రహాలను ఓ దుండగుడు ధ్వంసం చేశాడు. కాగా బుధవారం రాత్రి ఈ విగ్రహాలను ధ్వంసం చేస్తున్న వ్యక్తిని పట్టుకుని గ్రామస్తులు దేహశుద్ధి చేసి పోలీసులకు సమాచారం అందించడంతో,విగ్రహాలు ధ్వంసం చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని కోటపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. విగ్రహాలను ధ్వంసం చేసిన వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఉడత బాపు గా పోలీసులు గుర్తించారు. అతను తాగిన మైకంలోనే ఈ ఘటనకు పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక సమాచారం.



# మంథని సిడిపిఓ పద్మ శ్రీ అక్రమాలపై పిడి విచారణ



**మంథని ఫిబ్రవరి 22( నినాదం న్యూస్):** మంథని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మశ్రీ అక్రమాలపై కొందరు సూపర్వైజర్లు జిల్లా కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం జిల్లా పీడీ రాఫ్ ఖాన్ విచారణ చేపట్టారు ఈ విచారణలో ఇద్దరు సూపర్వైజర్లు మంథని ప్రాజెక్టులో పని చేస్తున్న స్వరూప అనే సూపర్వైజర్ ఏప్రిల్, మేనెలలో విధులకు హాజరు కాకుండా జీతం చేసి డబ్బులు చెల్లించారని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై జిల్లాప్రాజెక్ట్ డైరెక్టర్ విచారణ చేపట్టగా ఇద్దరు సూపర్వైజర్లు మాత్రం తామే ఫిర్యాదు చేసినట్టు పిడికి వాంగ్మూలం ఇచ్చినప్పటికీ లిఖితపూర్వకంగా తెలుపలేదని పిడి పేర్కొన్నారు. ఫిబ్రవరి 6 నుండి మార్చి 4 వరకు మంథని సిడిపిఓ సెలవు లో ఉంటూ రజిత అనే సూపర్వైజర్ కు ఇన్చార్జి సిడిపిఓగా బాధ్యతలు అప్పగించిన కార్యాలయానికి సంబంధించిన కారును మాత్రం స్వాధీన పరచలేదు దీనిపై కూడా పిడి విచారణ చేపట్టారు. అంతేకాకుండా కార్యాలయానికి సంబంధించిన కారు ఇంచార్జి సిడిపిఓ కు స్వాధీన పరచలేదని సూపర్వైజర్ రజిత పేర్కొన్నారు విధులకు హాజరు కాకుండా జీతం చేయడం కార్యాలయానికి సంబంధించిన కారును స్వాధీనపర్చకపోవ డం సరైనది కాదని జిల్లా కలెక్టర్కు తగు నివేదికను అందిస్తానని విలేకరులకు తెలిపారు.

# భూ సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సమాచారంతో సిద్ధంగా ఉండాలి





## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**జిల్లాలో ఉన్న భూ సమస్యల సంపూర్ణ సమాచారంతో పాటు, భూ సమస్యల పరిష్కారానికి ధరణిలో చేయాల్సిన చేర్పులు, మార్పులు, చట్టాల సవరణ, మొదలగు వాటిపై ఇవ్వాల్సిన నివేదికలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తన క్యాంపు కార్యాలయంలో భూసమస్యల పరిష్కారానికి ధరణి కమిటీ సమావేశానికి అందించాల్సిన నివేదిక రూపకల్పనపై అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూ సమస్యలపై ధరణి, ప్రజావాణి ద్వారా వస్తున్న దరఖాస్తులు, పెండింగ్ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధరణిలో అందుబాటులో ఉన్న మాడ్యుల్స్ లో వచ్చిన దరఖాస్తులు, వాటిపరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.భూ సమస్యల పరిష్కారానికి ధరణి కమిటీ అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించ నుందని,ఇందుకోసం మండలాల వారీగా పెండింగ్ ధరణి దరఖాస్తులు, ప్రస్తుత పరిస్థితి, పెండింగ్ ఉండడానికి గల కారణాలతో కూడిన నివేదిక తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యల పరిష్కార సమయంలో సర్వే నిర్వహణ, సెటిల్మెంట్, పట్టాల జారీలో ఎదురవు తున్న సమస్యల వివరాలు, వాటి పరి ష్కారానికి తీసుకోవాల్సిన చర్యలతో సంపూర్ణ నివే దిక సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. నిషేధిత జాబితాలో ఉన్న భూముల వల్ల వస్తున్న సమస్యలు, షెడ్యూల్ ఏరియా భూములు, రెవెన్యూ, అటవీ శాఖ మధ్య సమస్యలు, దేవాదాయ, వక్ఫ్ భూముల, తదితర సమస్యల సంపూర్ణ సమా చారంతో నివేదికలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు సి.హెచ్. మధుమోహన్, హనుమా నాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, పెద్దపల్లి, రామగుండం తహసిల్దార్ లు, రెవెన్యూ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### భద్రకాళి అర్చకులు డా. విజయసారథి-మాధవి జంటకు

# అనురాగ దంపతుల పురస్కారం ప్రదానం



**రామగిరి ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** రామగిరి మండలం సెంటనరి కాలనీకి చెందిన భద్రకాళీ ఉపాసకులు, ఆగమశాస్త్ర కోవిదులు డాక్టరేట్ గ్రహిత సముద్రాల విజయసారథి-మాధవి జంటకు అనురాగ దంపతుల పురస్కారం-2024 అవార్డును హైద్రాబాద్ చిక్కడపల్లి లోని సాంస్కృతిక కార్యక్రమాల వేదిక శ్రీ త్యాగరాజ గాన సభ నందు బుధవారం ప్రధానం చేయడం జరిగింది.శిఖరం ఆర్ట్ థియేటర్స్ హైద్రాబాద్ వారు అన్యోన్యముగా ఉంటూ ఉమ్మడి కుటుంబాలకు ప్రతికగా ఉన్న ఐదు నుండి పది జంటలకు రెండు సంవత్సరాలకొకసారి ఈ అవార్డును ప్రధానం చేస్తారు. అనురాగానికి మరింత స్ఫూర్తిగా రాబోయేరోజుల్లో మరింత అన్యోన్యంగా, అనురాగంగా ఉండాలనే కాంక్షతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిర్వ హకులు కృష్ణగారు తెలిపారు. ప్రముఖ రంగస్థల నటులు, యువ కళావాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పూర్వ కేంద్ర మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాలాచారి,ప్రముఖ కెరళ జ్యోతిష్య నిపుణులు, హారతి స్మార్ట్ శివనరసింహన్, సామాజిక వేత్తలు డాక్టర్ కొత్త కృష్ణవేణి-శ్రీనివాస్ దంపతుల చేతుల మీదుగా మాధవి-విజయసారథి దంపతులు ఈ అవార్డును అందుకున్నారు.అనురాగ దంపతులకు అందజేసిన ముత్యాల దండలను మార్చుకుని, దంపతులిరువురికి తలపై కిరీటాలు ధరింపి, శాలువాకప్పి, అవార్డు జ్ఞాపికఅందజేసి ఘనంగా సన్మానించారు. ఈ అవార్డుకు ఎంపికైన మాధవి-విజయసారథి దంపతులను పలువురు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# తప్పిపోయిన పిల్లల కేసును చేదించిన పోలీసులు

### విలేకరుల సమావేశంలో సిఐ నాగభూషణం

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22(నినాదం న్యూస్)** వనపర్తి జిల్లా కేంద్రంలో గత రెండు రోజుల క్రితం తప్పిపోయిన పిల్లల కేసు నమోదు చేసుకుని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఐదు పోలీసు బృందాలుగా ఏర్పడి సీసీటీవీ పుటేజ్ ఆధారంగా పిల్లల్ని కేసు చేదించి సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, వనపర్తి టౌన్ ఎస్ఐ, జయన్న తెలిపారు, తప్పిపోయిన అమ్మాయిలు మంత్రాలయంలో పట్టుకున్నట్లు తెలిపారు, గురువారం వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో , వనపర్తి పట్టణానికి చెందిన పాత బజార్ చెందిన పావని 12 సంవత్సరాలు, పాత కోటకు చెందిన మౌనిక 12 సంవత్సరాల వయసుగల ఇద్దరు బాలికలు, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నారని, ఈ సందర్భంలో గతంలో మంత్రాలయం పోయిన అనుభవం కలిగిన పావని వాళ్ల స్నేహితురాలైన మౌనికను వెంటబెట్టుకొని మంత్రాలయానికి వెళ్లిందని దర్శనం కోసం వెళ్లినట్లు తెలిపారు, అంత లోపలే తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా వెళ్లిన ఇద్దరు బాలికలు పైన తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు, ఈ విషయం పైన కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న సందర్భంలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షితమూర్తి వెంటనే రంగంలోకి దిగి ఎస్పీ ఆదేశాల మేరకు గోపాల్పేట ఎస్సై హరిప్రసాద్,



వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, పాన్గల్ ఎస్సై వేణు, తో కూడిన ప్రత్యేక టీములుగా ఏర్పాటు చేసి గాలింపు ముమ్మరం చేయడం జరిగిందని ఒక ప్రకటన ఆధారంగా, ఈ విషయాన్ని చూసిన, పరిశీలించిన మంత్రాలయం పోలీసులు వనపర్తి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు సిఐ తెలిపారు, వెంటనే పోలీసు బలగాలను ప్రత్యేకటీంలను పంపించి అక్కడ ఉన్నఇద్దరు చిన్నారులను వనపర్తికి తీసుకెచ్చి వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు సిఐ తెలిపారు

### మిత్రుడి కుటుంబానికి

# ఆర్థిక సహాయం

### 1993,94 పదవ తరగతి మిత్ర బృందం



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** చిన్ననాటి మిత్రుడు గుండెపోటుతో మరణించిన వారి కుటుంబ సభ్యు లకు మేము ఉన్నామని మనోధైర్యాన్ని కల్పించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు సుల్తానాబాద్ మండల కేం ద్రానికి చెందిన నగునూరి చంద్రశేఖర్ ఈనెల 13న గుండెపోటుతో ఆకస్మిక మరణం చెం దారు. తనతో పాటు పదవ తరగతి వరకు చదు వుకున్న మిత్రుడు మరణంతో,చంద్రశేఖర్కూతుళ్లను,భార్యను ఓదార్చి వారి కుటుంబానికి ఎస్ ఎస్సి 1993,94 జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులందరూ కలిసి వారి కుటుంబానికి 60 వేల రూపాయల డిపాజిట్ చేసి బాండ్ అందజేసి,వారి ప్రగాఢ సానుభూతి తెలిపినారు. కార్యక్రమంలో మిత్రబృందం, లింగమూర్తి,బిక్షపతి, రమే ష్,సంతోష్, యుగంధర్, శ్రీధర్, సుధాకర్, సంపత్,అలీ,అశోక్,సంతోష్ తదితరులు పాల్గొ న్నారు.

## సీఎం మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం



**రామగిరి ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** రామగిరి మండలంలోని బేగంపేటలోని రాజరాజేశ్వర దేవలయ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ చిత్రపటాలకు అర్చక సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. గత బిఆరెస్ ప్రభుత్వ హయాంలో పెండింగ్ లో ఉన్న దూప దీప నైవేద్య (డిడిఎన్) వేతనాలను విడుదల చేసినందుకు గాను ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వేతనల విడుదలకు కారణమైన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అర్చకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కొత్తగడ్డల శివచందర్, పానకంటి సంతోష్ శర్మ, సత్యనారాయణ చార్యులు, కృష్ణమాచార్యులు, మురళీధర్ చారి, విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు.

## గంగాపూర్ జాతరకు బందోబస్తు

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్ ):** కొమరం భీంఆసిఫాబాద్ జిల్లా, రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలో జాతర ఈ నెల23 నుండి ముడు రోజులపాటు, వెంకటేశ్వర స్వామి జాతర జరగనున్నది.జాతరకు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనానున్నారు.ఈ నేపద్యంలో గురువారం రోజున జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.ట్రాఫిక్ నియంత్రణకు పలు సూచనలు చేశారు.జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ జాతర కోసం ఒక డిఎస్పీ,ఏడుగురు సీఐలు,13 మంది ఎస్ఐలు,100 మంది పోలీసులు పాల్గొంటారని తెలిపారు.అనంతరం జిల్లా ఎస్పీ,స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు,అర్చకులు ఎస్పి నీ శాలువతో సత్కరించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కగాజ్నగర్ డిఎస్పీ కరుణాకర్, రెబ్బాన సి. ఐ. చిట్టిబాబు,ఆసిఫాబాద్ సి. ఐ.సతీష్, ఆలయ ఇ. ఒ.బాపిరెడ్డి,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.